క్లుప్తంగా

వాటెన్ ఐడియా.!



చెన్నారావుపేట : ఎండలు మండిపోతుండటంతో ఓ ద్విచక్ర వాహనదారుడు ఎండ నుంచి కాపాడుకోవడానికి చెట్ల ఆకులను తలకు కట్టుకున్నాడు. చెన్నారావుపేట మీదుగా ప్రయాణిస్తున్న సమయంలో ఫోన్ రావడంతో ఆగాడు. దీంతో తలకు ఉన్న చెట్టు ఆకులు చూసి పలువురు ఆహా.. ఆకులు ఎంత పనిచేస్తున్నాయి.. అని చెప్పుకోవడం విశేషం. అందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని చెప్పేది.. మరి నాటేద్దామా..

'పరామర్శించకపోవడం విచారకరం'

పరకాల : ఆర్థిక ఇబ్బందులతో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న హైబోతుపల్లి గ్రామ సర్పంచ్ కంచ కుమారస్వామి కుటుంబాన్ని 15 రోజులు అవుతున్నా స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించకపోవడం విచారకరమని వైఎ స్సార్‌టీపీ పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆముదాలపల్లి మల్లేషం ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో కంతాత్మకూర్ సర్పంచ్ కొమురయ్య, కామారెడ్డిపల్లె సర్పంచ్ దొమ్మటి ఎల్లస్వామి అనారోగ్యంతో, అదే గ్రామానికి చెందిన ఎంపీటీసీ కంచ వరలక్ష్మీ భర్త కుమారస్వామి రోడ్డు ప్రమాదంలో చని పోతే వారి కుటుంబానికి మాజీ సీఎం దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆర్థికంగా అండగా నిలవటం జరిగిందన్నారు. మాజీ మంత్రి కొండా సురేఖ చొరవతో ఆదుకోవడం జరిగిందన్న ఆయన ఓ యువ సర్పంచ్ ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకుంటే ఎమ్మెల్యే ధర్మారెడ్డి ఆర్థికంగా ఆదుకోకపోయినా పలుకరించకపోవడాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు.

పరామర్శ



ఐనవోలు: మండలంలోని పంథిని గ్రామానికి చెందిన ఉప్పరి సాయిబాబు ఇటీవల ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆదివారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి ఆర్థికసాయం అందజేశారు. ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అధ్యక్షుడు పోలెపల్లి శంకర్‌రెడ్డి, ఎంపీటీసీ సోమేశ్వర్‌రావు, మాజీ సర్పంచ్ సదానందం, ముఖ్య నాయకులు ఉన్నారు.

తాటిచెట్టు పైనుంచి ప్రమాదవశాత్తు కిందపడి నందనం గ్రామానికి చెందిన గీత కార్మికుడు బుర్ర కొమురయ్య గాయాలపాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర నాయకుడు బొనగాని యాదగిరిగౌడ్ ఆదివారం కొమురయ్యను పరామర్శించారు.

రాయపర్తిలో..

రాయపర్తి : మండలంలోని బాల్‌నాయక్‌తండా సర్పంచ్ బానోత్ జగన్ తల్లి బానోత్ సత్తెమ్మ ఇటీవల మృతిచెందింది. కాగా బాధిత కుటుంబ సభ్యులను ఆదివారం ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ పరామర్శించారు. ఈ సందర్భంగా సత్తెమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు



నడికూడ : రోడ్డు ప్రమాదాలకు నివారణ వరంగల్ పోలీస్ కమిషనర్ సీపీ రంగనాథ్ ఆదేశాల మేరకు చర్యలు చేపట్టినట్లు స్థానిక కిషన్ తెలిపారు. సెక్టార్ ఎస్సైలు ప్రశాంత్‌బాబు, హరికృష్ణ, శివకృష్ణ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలు అయిన కొకొండ క్రాస్ రోడ్డు, ధర్మారం, వెల్లంపల్లి క్రాస్ రోడ్డు పక్కన ఉన్న చెట్ల పొదలను, రోడ్డుకు అడ్డుగా ఉన్న చెట్టు కొమ్మలను నరికించారు. జాహిద్, అజయ్‌రాజ్, సిబ్బంది పాల్గొన్నారు.

బియ్యం అందజేత

వరంగల్: నగరంలోని 13వ డివిజన్ ఎంహెచ్ నగర్‌లోని దామెర మహబూబీకి వాక్ సమాఖ్య ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి, బీజేపీ కన్వీనర్ డాక్టర్ వన్నాల వెంకటరమణ 50కిలోల బియ్యం, నిత్యావసర వస్తువులను బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ సమక్షంలో ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ బాధితురాలి ఇంటి స్థలంలో బీఆర్‌ఎస్ జెండా గద్దెను నిర్మించి బీఆర్‌ఎస్ నాయకులు కబ్జాకు యత్నించగా, బాధితురాలి పక్షాన మూడు రోజులుగా బీజేపీ నాయకులు చేసిన పోరాటం ఫలించి ఆ స్థలం ఆమెకు తిరిగి దక్కిందన్నారు. వాక్ సమాఖ్య ఫౌండేషన్ ద్వారా వర్ధన్నపేట మండలంలోని 650పైగా కుటుంబాలకు గత 15ఏళ్లుగా బియ్యం పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు.

నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి

- పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి
- వానాకాలం నాటికి పనులు పూర్తి చేయాలి



బ్రిడ్జి నిర్మాణ పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ధర్మారెడ్డి

సంగెం : హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించేలా అధికారులు పర్యవేక్షించాలని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సూచించారు. వరంగల్-మహబూబాబాద్ ప్రధాన రహదారిలో సంగెం మండలం కాపులకనిపర్తి వద్ద నిర్మిస్తున్న బ్రిడ్జిని వానాకాలం ప్రారంభంలోగా పూర్తి చేయాలని ధర్మారెడ్డి అన్నారు. రూ.1.50కోట్లతో నిర్మితమవుతున్న హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులను ఎమ్మెల్యే ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయితే వర్షాకాలంలో చెరువు మత్తడి వరద వల్ల ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రయాణాలు సాగించవచ్చని అన్నారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయితే రహదారి వెంట ప్రయాణించే ప్రజల చిరకాల కోరిక నెరవేరుతుందన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయంలోనే ప్రధాన రహదారులు, మండలాలు, గ్రామాల అనుసంధానం రోడ్లు అభివృద్ధి చెందాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీల సంక్షేమానికి కృషి

దామెర: మైనారిటీల సంక్షేమానికి కృషి చేస్తానని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. వైస్ ఎంపీపీ ఎండీ.జాకిర్ అలీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ముస్లిం రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం (ఎంఆర్‌పీఎఫ్) సభ్యులు ఆయన నివాసంలో కలిశారు. మైనారిటీ కమ్యూనిటీ భవనాలు, రెసిడెన్షియల్ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఆదివారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరయ్యే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వానికి మైనారిటీలు అండగా నిలువాలని కోరారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మహమ్మద్ అజీజ్, డాక్టర్ రాజేమహ్మద్, నయీముద్దీన్, నన్నేసాహెబ్, ఇంతియాజుద్దీన్ తదితరులు ఉన్నారు.

నేటినుంచి సీఎం కప్ క్రీడలు



క్రీడా ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ, అధికారులు



రాయపర్తి : మండలకేంద్రంలో..

ఖానాపురం : మండలంలోని అశోక్‌నగర్‌లో నేటి (సోమవారం) నుంచి మూడు రోజుల పాటు సీఎం కప్ క్రీడలు నిర్వహించనున్నట్లు ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు తెలిపారు. ఈ మేరకు అశోక్‌నగర్ గిరిజన సైనిక్‌స్కూల్‌లో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాన్ని ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల పరిధిలోని క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎంపీడీఓ సుమనవాణి, వైస్ ఎంపీపీ రామసహాయం ఉమారాణి, సర్పంచ్ గొర్రె కవితారవి, డైరెక్టర్ శ్రీనివాసరావు, ఫిజికల్ డైరెక్టర్లు శాంతయ్య, వెంకటేష్, శ్రీధర్, సుభద్ర, తదితరులు పాల్గొన్నారు.

క్రీడల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి..

రాయపర్తి : మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలోని క్రీడా ప్రాంగణంలో క్రీడల నిర్వహణ ఏర్పాట్లను ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్ పరిశీలించారు. తెలంగాణ క్రీడా సంబరాలకు స్వాగతమంటూ మాట్లాడారు. సీఎం కప్‌ను గెలుచుకునేందుకు ఔత్సాహికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కిషన్ నాయక్, ఎంఈఓ నోముల రంగయ్య, సర్పంచ్‌లు రెంటాల గోవర్ధన్‌రెడ్డి, గారె నర్సయ్య, మార్కెట్ డైరెక్టర్ యాదగిరిరెడ్డి, ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బంది కలిగించొద్దు



రాయపర్తి : మైలారంలో కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి సూచనలిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

రాయపర్తి : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలిగించొద్దని తగిన సౌకర్యాలను కల్పిస్తూ త్వరగా కాంటాలు వేయాలని ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని మైలారం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు సందర్శించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ యాదగిరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెండు కొనుగోలు కేంద్రాలు వద్దు

చెన్నారావుపేట : చెన్నారావుపేట రెవెన్యూ పరిధిలో రెండు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకూడదని సొసైటీ డైరెక్టర్ ఎడ్ల మంజుల తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆమె విలేకరులతో మాట్లాడారు. చెన్నారావుపేట సొసైటీ పరిధిలో ఇటీవల ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ధాన్యం, మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారని అన్నారు. అయితే బోజేర్వులో ఉన్న కొనుగోలు కేంద్రాన్ని జోజిపేటనారాయణ తండాలో దుర్గాభవాని ఎఫ్‌పీఓ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారని అన్నారు. దీంతో రెండు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం వల్ల సెంటర్‌లకు నష్టం వాటిల్లుతోందని, సొసైటీకి లాభాలు తక్కువగా వస్తాయన్నారు. బోజేర్వులో ఏర్పాటు చేసిన దుర్గాభవాని ఎఫ్‌పీఓ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మళ్లీ అక్కడికే తరలించాలని డిమాండ్ చేశారు.

కల్వర్టు నిర్మించాలి



కల్వర్టు నిర్మించాలని ఆందోళన చేస్తున్న ప్రజలు

చెన్నారావుపేట : కట్టయ్యపల్లి రోడ్డు సొసైటీ సమీపంలో కల్వర్టు నిర్మించాలని స్థానికులు ఎడ్ల రాజిరెడ్డి, సురేష్, మల్లయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం చెన్నారావుపేట-కోనాపురం రోడ్డుపై ఆందోళన చేశారు. వర్షాకాలంలో వరద నీరు బయటికి పోకుండా ఇళ్లలోకి వస్తోందన్నారు. గతంలో ఉన్న విధంగా కల్వర్టు నిర్మిస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవని సంబంధిత అధికారులకు తెలిపిన పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కల్వర్టు నిర్మించకుండా రోడ్డు వేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

తల్లిదండ్రులను మించిన దైవం లేదు



సీఐ సదన్‌కుమార్‌కు కేక్ తినిపిస్తున్న మహిళ



దుగ్గొండి: కేక్ కట్ చేస్తున్న మాతృ మూర్తులు

వర్ధన్నపేట : జన్మనిచ్చిన తల్లిదండ్రులను మించిన దైవం లేదని, వారిని ప్రేమగా ఆదరించాలని వర్ధన్నపేట సీఐ సదన్‌కుమార్ అన్నారు. అంతర్జాతీయ మదర్స్ డేను పురస్కరించుకుని ఆదివారం మండలంలోని రాంధన్‌తండాలో మదర్స్ డేను కేక్ కట్ చేశారు. అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. మనకు జన్మనిచ్చిన అమ్మకు మనం ఏమి చేయాలో తెలుసుకోవాలన్నారు. సమాజంలో కొందరు తల్లిదండ్రులను చూసుకోకపోవడంతో అనాథాశ్రమాలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్తులు గోపాల్, గణేష్, భాస్కర్, యువకులు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

మాతృ దినోత్సవ వేడుకలు

దుగ్గొండి : మండలంలోని పలు గ్రామాలలో మాతృ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. పిల్లలు తమ తల్లుల చేత కేక్‌లు కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. తమ మాతృమూర్తులకు కొత్త దుస్తులు అందించి అభిమానాన్ని చాటుకున్నారు. ప్రపంచంలో అన్నింటి కంటే గొప్పది తల్లి ప్రేమ మాత్రమేనని వారు తెలిపారు.

హనుమాన్ జయంతి



ఖానాపురం: ఇరుముడితో భద్రాచలం వెళ్తున్న హనుమాన్ మాలధారణ స్వాములు

దుగ్గొండి : మండలంలోని నాచినపల్లి శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో ఆదివారం హనుమాన్ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో హనుమత్ హోమం చేశారు. అనంతరం హనుమాన్ మాల ధరించిన భక్తులకు అర్చకుడు యాదగిరి రమేష్‌మూర్తి కుటుంబ సభ్యులు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో నాగేందర్ స్వామి, కీర్తన, భక్తులు కొమ్మెర కుమారస్వామి, మట్ట రాజు, పుట్టపాక రాజేందర్ పాల్గొన్నారు.



దుగ్గొండి: నాచినపల్లి రామాలయంలో..

హనుమాన్ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు

ఖానాపురం : మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లోని హనుమాన్ దేవాలయాల్లో స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని స్వాములు ఇరుముడులు కట్టుకున్నారు. ప్రత్యేక పూజలు చేసి ఇరుముడులతో భద్రాచలం బయలుదేరి వెళ్లారు. కర్ణాకర్, ఎల్లయ్య, వెంకన్న, శ్రీను, రజనీకాంత్, లింగబత్తుల యాకస్వామి, తదితరులు పాల్గొన్నారు.

విరాళం అందజేత



సంగెం : మండలంలోని ఎల్గూర్‌రంగంపేటలో పునర్ నిర్మితమవుతున్న శివాలయానికి స్థానిక ఎంపీటీసీ బానోత్ పద్మశ్రీనివాస్ దంపతులు రూ.50,116ల విరాళాన్ని కమిటీకి అందజేశారు. సర్పంచ్ పోతుల ప్రభాకర్, ఉప సర్పంచ్ బోనాల కొమురయ్య, లక్ష్మీనారాయణ, రమేష్, శ్రీనివాస్ నాయకులు కంది కిషన్, సంబరాజు అజేయ్‌కుమార్, బోనాల శ్రీనివాస్, బోగి రవి, బందెల రమేష్‌బాబు, పసునూటి అశోక్, సురేందర్, అనిల్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహ ప్రతిష్ఠాపనకు..



రాయపర్తి : మండలంలోని కేశవాపురం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహ ప్రతిష్ఠాపన కోసం ఆదివారం బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు బిల్లా సుధీర్‌రెడ్డి రూ.20వేలు విరాళంగా అందించారు. కార్యక్రమంలో అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు చిలుముల్ల రమేష్, చిలుముల్ల కృష్ణ, తూళ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



ఖానాపురం : ఖానాపురం హైస్కూల్‌లో 1996-97 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు తమ తోటి స్నేహితుడి కుమార్తె వివాహానికి రూ.28వేల ఆర్థికసాయాన్ని ఆదివారం అందించారు. కార్యక్రమంలో వీరమనేని సాగర్ రావు, అక్బర్, హైమద్‌పాష, ఇస్మాయిల్, రమేష్, రాజు, రాజు, సుధాకర్, రాజన్న, వస్తం, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వైభవంగా పోచమ్మ తల్లి బోనాలు

హసన్‌పర్తి: 56 డివిజన్ టీఎన్జీవోస్‌కాలనీ -2లో పోచమ్మతల్లి బోనాలు వైభవంగా జరిగాయి. కార్యక్రమాన్ని పురస్కరించుకుని బోనాల ప్రదర్శన ఆకట్టుకుంది. మహిళలు బోనాలతో భారీ ర్యాలీ నిర్వహించి పోచమ్మ తల్లికి సమర్పించారు. ఈ సందర్భంగా కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఐదురోజుల పాటు పోచమ్మ తల్లి ఆలయ పునఃప్రతిష్ఠాపన విజయవంతానికి సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు ఎలుగాటి మురళీధర్ రెడ్డి, రమేష్, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు రాంరెడ్డి, కిషన్‌రెడ్డి, రాచర్ల కిరణ్, గుత్తికొండ నారాయణ, రమేష్, శ్రీధర్, మంజుల, రాజిరెడ్డి, మల్లారెడ్డి, దేవ్‌సింగ్, మహేందర్, అజయ్, లక్కిరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, అశోక్, రాఘవులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



బోనాలతో ఆలయానికి వెళ్తున్న మహిళలు

దేవాలయంపై కుటుంబ పెత్తనం సరికాదు



మాట్లాడుతున్న కార్పొరేటర్ అనిల్‌కుమార్

కాశిబుగ్గ: వరంగల్ దయానందకాలనీలోని కనకదుర్గామాత దేవాలయం అభివృద్ధి పేరుతో కాంగ్రెస్ నాయకుడు మీసాల ప్రకాశ్ చేస్తున్న కుటుంబ పెత్తనం సరికాదని 27వ డివిజన్ బీఆర్‌ఎస్ కార్పొరేటర్ చింతాకుల అనిల్‌కుమార్ అన్నారు. కనకదుర్గామాత దేవాలయం ప్రాంగణంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో అనిల్‌కుమార్ మాట్లాడుతూ తన కుటుంబ సభ్యులను ట్రస్టీలుగా నియమించుకొని ఆలయంపై మీసాల ప్రకాశ్ కుటుంబ పెత్తనం సాగిస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులు కూరతోట సదానందం, చింతాకుల సునీల్‌కుమార్, సింగిరెడ్డి సాంబ, వెంకన్న, కొమ్ము రాజ్‌కుమార్, శ్రీధర్, యాకుబ్, కమిటీ సభ్యులు గడ్డల యాలాద్రి, సవారియా సురేష్, శివశంకర్, మొగిళి, పూజారి శరత్, పరమేశ్వర్, రాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అ'పూర్వ' సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న గురువులు, పూర్వ విద్యార్థులు

ఐనవోలు: పదవతరగతి 1995-96 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఐనవోలులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. 27 ఏళ్ల క్రితం పదో తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఒక్కచోట చేరి ఆత్మీయంగా పలకరించుకున్నారు. అలనాటి తీపి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. విద్య నేర్పిన గురువులకు పాదాభివందనం చేసి శాలు వాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ముఖ్య అతిథిగా డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు హాజరై ఉన్న ఊరును, కన్నతల్లిని, దేవాలయం లాంటి చదువుకున్న పాఠశాలను మరిచిపోకూడదన్నారు. కార్యక్రమంలో ఆనాటి గు రువులు ప్రభాకర్, జనార్ధన్‌రెడ్డి, రాజేందర్, పరిపూర్ణాచారి, కిషన్ రావు, జ్యోతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పుల్యాల రాజిరెడ్డి, మిద్దెపాక రవీందర్, పాక ఉపేందర్, పొన్నాల రాజు, గడ్డల సురేందర్, కాట బో యిన కుమారస్వామి, శ్రీను, జగదీశ్వర్, రాజు, రా ము, కుమారస్వామి, మాధవి, లత, రజిత, రమాదేవి, కళావతి, ఉప సర్పంచ్ అడ్లగూడి సతీష్, శ్రీమల్లికార్జునస్వామి ఆలయ మాజీ చైర్మన్ మునిగాల సమ్మయ్యతో తదితరులు పాల్గొన్నారు.

ముస్లింల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఖిలా వరంగల్: ముస్లిం, మైనార్టీల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. వరంగల్ ఫోర్ట్‌రోడ్డు పెరకవాడలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే నరేందర్‌ను ఖిలా వరంగల్ ఈద్గా, కబరస్థాన్ నూతన కమిటీ అధ్యక్షుడు ఎంఏ.జబ్బార్, కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలో రూ.1.5కోట్ల అంచనా వ్యయంతో ఈద్గాను సుందరంగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఖిలా వరంగల్ ఈద్గా, హజ్రత్ సయ్యద్ జానుల్లాహ షహీద్ గ్రేవియార్డ్‌కు వక్ఫ్‌బోర్డ్ నూతన కమిటీ కార్యవర్గ ప్రతినిధులు పాల్గొన్నారు.



రైతు సేవా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

రైతులు బాగుంటేనే దేశం బాగుంటుంది

వరంగల్ చౌరస్తా: రైతులు బాగుంటేనే దేశం బాగుంటుందని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నరేందర్ అన్నారు. వరంగల్ హంటర్‌రోడ్డులో రైతు సేవా కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్చి, పత్తి, వరి మొదలగు పంటలకు కావాల్సిన సేంద్రియ పురుగు మందులు రైతు సేవ కేంద్రంలో లభిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకుడు పొన్న స్వామి కార్పొరేటర్ గందె కల్పన, బీఆర్‌ఎస్ నాయకులు గందె నవీన్‌కుమార్, అనిల్‌కుమార్, సునీల్ కుమార్, సుధాకర్, గోపాలకృష్ణ, చిన్నారావు పటేల్, సంజీవులు, రైతులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

కాశిబుగ్గ: 19వ డివిజన్ కాశిబుగ్గకు చెందిన చింత చరణ్ (సన్నీ) అనే యువకుడు ఇటీవల వరంగల్ బస్టాండ్ వద్ద బస్సు ప్రమాదంలో మృతి చెందాడు. ఈమేరకు బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే నరేందర్ పరామర్శించారు.

లారీ ఓనర్ల సంక్షేమానికి కృషి



మాట్లాడుతున్న శ్రీనివాస్ నాయుడు

ఖిలా వరంగల్: ఇసుక లారీ ఓనర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని న్యూ కాకతీయ సాండ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చుంచు రాజు, ప్రధాన కార్యదర్శి సీహెచ్.శ్రీనివాస్ నాయుడు అన్నారు. ఈమేరకు వరంగల్ ఎనుమాముల సమీపంలోని వరంగల్ జిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ జిల్లా కార్యాలయ ప్రాంగణంలో కోశాధికారి ఎస్.ప్రేమ్ కుమార్ అధ్యక్షతన నూతన కార్యవర్గ ప్రతినిధులు సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమిటీ గౌరవ అధ్యక్షుడిగా తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, చీఫ్ అడ్వైజర్‌గా లారీ ఓనర్స్ రాష్ట్ర కోశాధికారి వేముల భూపాల్, లీగల్ అడ్వైజర్‌గా ఎం.కిషన్‌కుమార్ గౌడ్‌ను నియమించినట్లు వివరించారు. సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ పోతు రాజు, నర్సింహారెడ్డి, గౌస్, రవీందర్, ప్రభాకర్‌రెడ్డి, వేణుగోపాల్‌రావు, శ్రీధర్, రవికిషోర్, విక్రమ్‌గౌడ్, రమేష్, మధుసూదన్, వీరస్వామి, రవీందర్, కుమారస్వామి, కరుణాకర్ పాల్గొన్నారు.

మినీ మహానాడును విజయవంతం చేయాలి

వరంగల్/రామన్నపేట: ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ఈనెల 16వ తేదీన వరంగల్ ములుగురోడ్డు సమీపంలోని సునీల్ గార్డెన్స్‌లో నిర్వహించనున్న వరంగల్ పార్లమెంటరీ నియోజకవర్గ స్థాయి తెలుగు వారి ఆత్మగౌరవ సభ (మినీ మహానాడు)ను విజయవంతం చేయాలని రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే, రాష్ట్రస్థాయి వరంగల్ పార్లమెంటరీ పరిశీలకులు బండి పుల్లయ్య పిలుపునిచ్చారు. నగరంలో ప్రైవేటు హోటల్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో టీడీపీ నాయకులు మాట్లాడుతూ వెండితెర ఇలవేల్పు ఎన్టీఆర్.. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని దేశానికి చాటి చెప్పిన మహనీయుడని కొనియాడారు. వరంగల్‌లో జరుగనున్న మినీ మహానాడును విజయవంతం చేయాలని రాష్ట్ర పార్టీ కార్యదర్శి బాబా ఖాదర్‌అలీ కోరారు. సమావేశంలో నాయకులు ఎండీ.రహీమ్, చాడా మరియ, రాష్ట్ర నాయకులు గట్టు ప్రసాద్ బాబు, విద్యాసాగర్‌రావు, నాగవెల్లి సురేష్, జీఎల్.శ్రీధర్ పాల్గొన్నారు.